అనీ అంటూరు.''

''అలాగా. అయితే...'' ప్రభాకర్ మాట పూర్తి చెయ్యనేలేదు... ఇంతలోనే 'దబ్' మన్న శబ్దం... వెనువెంటనే బిగ్గరగా నవ్వు వినిపించాయి. ప్రభాకర్ ఉలికి పడి పెరటి వైపు వెళ్లాడు.

పక్కింటావిడ రాధ కాలుతప్పగొట్టుకుని పడినట్టుంది. ప్రభాకర్ సతీమణి అక్కడేదో జోక్ పేలినట్టు పడీపడీ నవ్వుతోంది. రాధ ఇన్‌సల్టుగా లేవలేక లేచి ఇంట్లో కెళుతోంది.

''అదేంటి శ్యామలా! పాపం ఆవిడ పడితే లేవ నెత్తక పోగా అలాగ నవ్వుతున్నావ్! ఆవిడేమనుకుంటుంది?'' ప్రభాకర్ మందలింపుగా అన్నాడు.



''చాల్లెండి సంబడం. ఎవరైనా పడితే నవ్వురాక ఏడుపొస్తుందేమిటి? ఎద్దంత మనిషి దభీల్న పడేసరికి పొట్ట చెక్కలైందనుకోండి'' ఇంకా నవ్వుతూనే వుంది శ్యామల.

ప్రభాకర్ నిట్టూర్చాడు. శ్యామలెప్పుడూ అంతే. ఎవరైనా పడితే ఇంగితమనేది లేకుండా నవ్వేస్తుంది. శ్యామలేనా? చాలామంది అంతే. ఎందుకలా చేస్తారో అర్థం కాదు.

''ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు? అలా బయటకెళితే కాస్తకరివేపాకు కొనుక్కురండి. దాని చేతులు విరగ... ఆ రాధకేమొచ్చి పోతుందో గాని, పెరట్లో చెట్టుకదాని ఒకరెమ్మ కరివేపాకు అడిగాను. ఓయబ్బో! దీని నీల్గుడు పాడుగానూ... 'చిన్నమొక్క కదండీ... రెమ్మలు తుంచను' అని ఎంత నిక్కచ్చిగా చెప్పింది! అందుకే దేవుడు బాగా బుద్ధిచెప్పాడు. నన్నలా అన్నదో లేదో అలాగే గుమ్మంతట్టుకు విరగబడింది. కాలో చెయ్యో విరిగితే మరీ బావుండేది.''

శ్యామల ధోరణికి నాకు పిచ్చెక్కిపోతోంది. ''శ్యామలా! మరీ అంత ఇదిగా మాటాడకు. రాధగారి కరివేపాకు మొక్క చాలా లేతది. ఇంతా అదినాటి ఓ నెలేమో. నాలుగు రెమ్మలు కూడా లేవుదానికి. ఎవరైనా ఎలాతుంచుతారు?'' కోపంగా అన్నాడు.

''ఓయబ్బో! వకాల్తా పుచ్చుకున్నారు దానితరువున... ఏమిచ్చిందేమిటి ఫీజు? అయినా ఇన్నేళ్ళ జీవితంలో మీరెప్పుడు నామాటకు విలువ నిచ్చారు కనుక. అంతా నాఖర్మలెండి. ఏనాడో నాముఖాన వ్రాసుండి మీ పెళ్లాన్నయ్యాను. ఇంతకీ మా అమ్మానాన్నాకు లేదు బుద్ధి. కాస్త కట్నానికి కక్కుర్తిపడి తక్కువ ధర అంటూ మీకు కట్టబెట్టారు. వాళ్లకేం పోయే కాలమో మరి. ఆ కాఫీ తాగండి... చల్లారి చచ్చినట్టున్నయ్.''

శ్యామలస్వరం ఇంజెన్ రొదలా హోరుమంటోంది.

మాటాడ కుండా కప్పతీసుకున్నాను. ''కాఫీ. మరీ పల్చగా వున్నయ్'' సిప్ చేస్తూ నోరు జారాను.

''వాడెప్పుడు చస్తాడోగాని... ఆ పాలవాడు నాప్రాణం తీస్తున్నాడు. అవి పాలో... నీళ్లో తేల్చుకోలేక చస్తున్నాను. అదేమి నీళ్ళుకలపడం! మరి వాడి బ్రతుకెన్నడు నీట గలిసి పోతుందో. మొన్నొగేదె చచ్చింది కూడాను. అయినా బుద్ధి



### శాంతమైన చావు

అవసాన దశలో భర్త మంచం దగ్గర చేరింది రచయిత్రి రంగమ్మ.

"ఈ బాధ భరించలేకున్నాను. గుండెల్లోంచి లావా పొంగి పొరలుతోంది. ఆకాశంలో కారుమబ్బులు కమ్మినట్లుంది. వెన్నెల మాసి పోయిన బంగారు పళ్ళెంలా వుంది నా భవిష్యత్తు..."

"రామచంద్రా? మహాప్రభో... నన్ను ఇప్పుడైనా కాస్త ప్రశాంతంగా చచ్చేవరం ప్రసాదించు తండ్రీ?" చేతులు జోడించాడు భర్త.

—ఉత్పల వరదరాజా (పొన్నూరు).

రాదు. వీడి తాడు తెగ... వీడి కాష్ఠం కాల."

ఖాళీ కప్పు విసురుగా పెట్టేసి త్వరత్వరగా వెనక్కి తిరిగాను ఆ వాక్ప్రవాహానికి దూరంగా పారిపోదామని. ఇంతలో వచ్చారు బాబిగాడు, చంటితల్లి స్కూలు నుంచి. బాబిగాడి బట్టల నిండా మురికి నీళ్ళ చింది వున్నాయి.

"నీకేం మాయరోగంరా కుంకా! అయ్యో! అయ్యో! ఇదేంటి ఈ అవతారం! చేసే దాన్ని నేనొకత్తెను వున్నానుగా బ్రతికి. ఒరే బాబీ ఎక్కడిదిరా ఈ బురదంతా?"

"మరే..మరేమో.. ఎవరో సైకిల్ వాడు స్పీడుగా పోతుంటే రోడ్డుమీద నీళ్ళ అన్నయ్య బట్టల మీద పడ్డాయి." చంటీ తల్లి నంగి నంగిగా అంది.

"వాడి స్పీడు తగలడిపోను. అసలు వాడు ఇంటిదాకా ఏం పోతాడ్లే. మధ్యలోనే దేనికిందో పడకపోడు. నేనన్నానంటే అది జరిగి తీరుతుంది. నాకు ద్రోహం చేసిన వాళ్ళు ఎప్పటికీ బాగుపడరు."

క్షణం ఆలస్యం చెయ్యకుండా రాకెట్ వేగంతో దూసుకొచ్చాను ఇవతలకు.

"ఏం చెబుతున్నాను... సినిసిజం గురించి కదూ! ఫరెగ్జాంపుల్..."

"ఒద్దు బాబూ ఒద్దు. నా భార్యను మించిన సినిక్ ఇంకో రుంటారనుకోను.నాకు సినిసిజమ్ గురించి బ్రహ్మాండంగా అర్థమైంది. కావాలంటే పరీక్షపెట్టు. ఫస్టు మార్కు తెచ్చుకుంటాను."

"అయితే మరి నేనిక వస్తాను."

"మంచిది. కానీ... ఒక్క సందేహం. ఇన్ని ఇజమ్‌ల గురించి చెప్పావు ఇంతకీ నువ్వెవరు? నీ ఇజమ్ ఏమిటి?"

"పిచ్చి వాడా! నన్నే గుర్తించలేదా? నాకు ఒక గుణమంటూలేదు. ఒక రకానికి చెందను. అన్నిరకాల మనుషుల్ని... వారి వింత వింత గుణాల్ని, పచ్చని ప్రకృతినీ, ఎండిన బీళ్ళనీ, ఉప్పొంగే సముద్రాన్నీ, అంతులేని ఆకాశాన్నీ... నా సందిట్లో పొదువు కుని నిశ్చలంగా సాగిపోయే అనంతవిశ్వాన్ని... విశాల ప్రపంచాన్ని."

* * *

ప్రియ చదువరీ!

మనుష్యుల్లో విధాలను, మనసుల్లో బేధాలను తెలుసుకున్నావుగా! మరి నువ్వేరకం మనిషివి? నీదెలాంటి మనసు? తెలుసు కోవాలనుంది... చెబుతావా నీవెవరివో?

శాడిస్టువా? అమ్మబాబోయ్!

సినిక్‌వా? వాటెవర్ యుమే థింక్... ఐ హేట్‌యు. పోనీ పెసిమిస్ట్‌వా? ప్చ్... పాపం.

మరి ఆప్టిమిస్ట్‌వా? ఓహ్... గ్లాడ్ టు మీట్‌యు.



### హర్ష ధ్వానాలు

చర్చిల్‌కి ఒక విచిత్రమైన అలవాటు వుండేది.

ఎంత పెద్ద ఉపన్యాసమైనా తనే స్వయంగా రాసుకునే వాడు. ఇంట్లో అద్దం ముందు రిహార్సల్ వేసుకునే వాడు. స్టేజి మీద అక్షరం పొల్లు పోకుండా గడగడా మాట్లాడే వాడు.

ముందుగానే ఉపన్యాస ప్రతిని పత్రికలకు అంద జేసే-డు. వాటిలో అక్కడక్కడ 'ప్రేక్షకుల హర్షధ్వానాలు' అని వుండేవి.

గమ్మత్తు ఏమిటంటే అక్కడ తప్పకుండా చప్పట్లు పడేవట..

— డి. సత్యమూర్తి


## వివాహ సంబంధములు

వివాహ సంబంధముల గురించి మీ కాలాన్ని, ధనాన్ని వృధా చేయనవసరం లేదు. అన్ని కులముల వారికి, అన్ని వయసుల వారికి మావద్ద తగిన సంబంధములు వున్నవి. ఒక నెల వ్యవధిలో సంబంధములు కుదర్చగలము. బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, కమ్మ, రెడ్డి, కాపు మొదలగు అన్ని కులముల వారికి మావద్ద ఏజంట్లు పని చేయుచున్నారు. మీ పూర్తి వివరములతో పాటు, స్వయంగా కాని స్వంత అడ్రసుగల స్టాంపు కవరుతో గాని సంప్రదించండి.

## భారతీయ వివాహ కేంద్రం

26–4–5, జ్ఞానోలివ్ వీధి,
గాంధీనగరం, విజయవాడ –3.

N.B. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణములలో ఏజంట్లు కావలెను.





నూతన యవ్వనం పొందండి!

జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలమును తిరిగి పొందుటకు ఇతర చికిత్సలవలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందు చున్నారు!

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన

కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు

మహంకాళి వీధి, సికిందరాబాదు. (GOVT REGD.)
సలహా ఫీజు 10॥ రూ. * మందుల ఖర్చులు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.

శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయబడును